Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 208 | హైదరాబాద్ | ఆదివారం 21 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు

తల్లిదండ్రులకు నేరుగా సమాచారం.. విద్యాశాఖ, మీసేవ నేతృత్వంలో వినూత్న కార్యక్రమం.. డిజిటల్ మస్కట్‌గా పాలపిట్ట

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

డిజిటల్ పాలనలో తెలంగాణ ప్రజాప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. విద్యాశాఖ ద్వారా అన్ని పాఠశాలల సమాచారం ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు, విద్యార్థులకు అందించనున్నారు. మీసేవ సహకారంతో వాట్సాప్ ద్వారా ఇకపై స్కూల్ అప్డేట్స్ నేరుగా వారి ఫోన్ కు చేరనున్నాయి. ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం, సేవలు, ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందనున్నారు. విద్యా పురోగతి, పరీక్షల సమాచారం, విద్యా సామగ్రి పంపిణీ, స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కార్యక్రమాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాల వంటి అంశాలపై సకాలంలో సమాచారం అందుబాటులోకి రానుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖకు చెందిన ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ-మీసేవ విభాగం, పాఠశాల విద్యా శాఖతో కలిసి అభివృద్ధి చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులకు పారదర్శకంగా, సులభమైన రీతిలో వేగవంతమైన సేవలను అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఈ డిజిటల్ సేవలను వినియోగించుకుంటున్నారు.

వాట్సాప్ ద్వారా మీసేవ ప్రస్తుతం అందిస్తున్న ప్రధాన సేవలు 1. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు, 2.హాల్ టికెట్ల డౌన్‌లోడ్, 3. మార్కుల మెమోలు, 4. పరీక్షా ఫలితాలు, 5. ఎస్ఎస్‌సీ మెమోలు, 6. బోనఫైడ్ సర్టిఫికెట్లు, 7. ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్లు, 8. ఎస్ఎస్‌సీ మెమో సవరణల దరఖాస్తులు అందుతాయి. ఈ సేవల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయంతో పాటు వ్యయం ఆదా అవుతోంది. రానున్న రోజుల్లో అందనున్న సేవలు.. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ వివరాలు, విద్యార్థుల హాజరు సమాచారం, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు, మధ్యాహ్న భోజన పథకం వివరాలు, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలు, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాల సమాచారం, రెసిడెన్షియల్ పాఠశాలల సంక్షేమ కార్యక్రమాల వివరాలు, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'ను డిజిటల్ మస్కట్‌గా పరిచయం చేశారు. పాలపిట్ట యానిమేషన్ వీడియోల ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులకు ముఖ్యమైన సమాచారం, అవగాహన సందేశాలు, వీడియోలు వాట్సాప్‌లో పంపించబడతాయి. దీనివల్ల ప్రభుత్వ విద్యా సమాచార ప్రసారం మరింత సులభంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు చేరువ అవుతుంది.

కాలర్ పట్టుకోండి

మొత్తం ధాన్యం కొనేదాక కాంగ్రెస్‌పై ఉద్యమం.. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న రైతు పాండురంగ కుటుంబానికి పరామర్శ
- బీఆర్ఎస్ తరపున రూ.3 లక్షల చెక్కు అందజేత

ఆదిలాబాద్/ఉట్నూర్/బోథ్, జూన్ 20: పండించిన పంటలు కొనుగోలు చేయాలని కాంగ్రె స్ నేతల కాళు పట్టుకోవద్దని, వారి కాలర్ పట్టుకోవాలని రైతులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం కొనేదాకా కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ తరపున ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారం కోల్పోతూ వస్తోందని.. రాష్ట్రంలో సైతం ఆ పార్టీ ఖేల్ ఖతం దుకాణ్ బంద్ అయ్యే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. జొన్న పంట కొనుగోలు చేయకపోవడంతో మనస్థాపం చెంది ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ కుటుంబాన్ని శనివారం కేటీఆర్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ తరపున మూడు లక్షల రూపాయల చెక్కును అందజేసి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అలాగే నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఏర్పాటు చేసిన పార్టీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. ప్రభుత్వం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడంతోనే రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. పాండురంగ 35 క్వింటాళ్ల జొన్నలను మార్కెట్‌లో విక్రయించేందుకు తీసుకువెళ్లి 15 రోజులపాటు వేచి చూడటంతో పాటు తూకం వేసిన జొన్న పంటను తరలించేందుకు క్వింటాలుకు రూ.350 చొప్పున లంచం అడిగారని ఆరోపించారు. చేతిలో డబ్బులు లేక పురుగుల మందుతాగి పాండురంగా ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని

- మిగతా 2వ పేజీలో

హస్తినలో కలుద్దాం

22, 23న నేను ఢిల్లీలోనే ఉంటా

అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ ఏర్పాటు చేయండి

మెట్రోపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, జూన్ 20: హైదరాబాద్ మెట్రో రైల్ పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని, అందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి శని వారం మరోలేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని ఆ లేఖలో కోరారు. ఈ నెల 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, మెట్రో ఫేజ్-2, ఐఆర్ఎఫ్‌సీ, ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అంశాలపై చర్చకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సీఎం విజ్ఞప్తి చేశారు. కాగా సీఎం ఆదివారం ముంబై నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆ సమయంలో అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డిని కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. మెట్రో టేకోవర్ ఐఎఫ్ఆర్‌సీతో రుణ ఒప్పందాలు, మెట్రో ఫేజ్2 సంబంధిత ప్రతిపా దనల ప్రతులతో సమావేశానికి తాను హాజరవుతానని లేఖలో ప్రస్తావించారు. సమా వేశం ఏర్పాటు చేసి తనకు సమాచారం ఇవ్వాలని లేఖలో కిషన్‌రెడ్డిని కోరారు. కాగా, ఈ నెల 16న కూడా హైదరాబాద్ మెట్రో రై లు అంశంపై కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఈ నెల 13న లేఖ రాశారు. సింగరేణిలో 40 లక్ష ల టన్నుల బొగ్గు మాయమైందని, దానిపై విచారణ జరిపించాలని ఆయన కోరారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్

- కురుమల ఆత్మగౌరవ భవనాన్ని
- ప్రైవేటుపరం ప్రయత్నాలు బాధాకరం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూన్ 20: కురుమ భవనాన్ని ప్రస్తుతం అద్దెకు ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. దొడ్డి కొమురయ్య పేరుతో నిర్మించిన ఆత్మగౌరవ భవనాన్ని ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలు బాధాకరమని, ఇది దొడ్డి కొమురయ్య ఆశయాలకు విరుద్ధమని విమర్శించారు. రాష్ట్రంలోని కురుమ, యాదవ సమాజాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు శుక్రవారం హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురు మ, యాదవ సమాజాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్

- మిగతా 2వ పేజీలో

మళ్లీ హార్ముజ్ జలసంధి మూసివేత

- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ నిర్ణయం
- దాడులకు ప్రతిగా ఇది తమ తొలి నిర్ణయమని ప్రకటన
- ముమ్ముందు మరిన్ని దూకుడు చర్యలుంటాయని హెచ్చరికలు
- ఇజ్రాయెల్, అమెరికా ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడ్డాయని ఆరోపణలు

- 2లో

మోదీ వల్లే భారత్‌కు స్థిరత్వం

150 కోట్ల మందిని అద్భుతంగా పాలిస్తున్నారు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు

వాషింగ్టన్: సుదీర్ఘ కాలం పాటు అధికారంలో కొనసాగుతున్న ప్రధాని మోదీ రాజకీయ చతురతను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొనియాడారు. 'మోదీ కార్యసాధకుడు, తెలివైన వారు, దృఢమైన వ్యక్తి, యుద్ధాలకు దూరంగా ఉంటారు' అని కితాబునిచ్చారు. అంతర్జాతీయ మీడియా సంస్థ

- మిగతా 2వ పేజీలో

లెబనాన్‌పై వైమానిక దాడులు

ఇద్దరు చిన్నారులతో సహా 9 మంది మృతి

నెతన్యాహు తెలివితో నిర్ణయం తీసుకోవాలి: ట్రంప్

బీరుట్, జూన్ 20: పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నానా తిప్పలు పడుతుంటే.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం ఆ ప్రయత్నాలకు గండికొడుతున్నారు. శనివారం దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక, డ్రోన్లతో విరుచుకుపడింది. మొదట హిజ్బుల్లా గ్రూపులు ఐడీఎఫ్

- మిగతా 2వ పేజీలో



ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కురుమ సమాజ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. కురుమ సమాజం సభలు, సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు పేద విద్యార్థుల వసతి గృహం కోసం కోకాపేట్‌లో ఐదు ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. రూ.7 కోట్ల వ్యయంతో దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించి, కురుమ సంఘానికి ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం దేశంలోనే వినూత్న సంక్షేమ కార్యక్రమం అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కొత్త యూనిట్ల పంపిణీని నిలిపివేసి వేలాది కుటుంబాల ఆశలను అడ్డుకుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఒకవైపు గొర్రెల పంపిణీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, మరోవైపు ఆత్మగౌరవ భవనాలను అద్దెకు ఇస్తోందని మండిపడ్డారు. దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం--వసతిగృహాన్ని ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కురుమ, యాదవ సంఘాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గొర్రెల పంపిణీ పథకాన్ని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కురుమ సమాజానికి అండగా నిలుస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

సనాతన జ్ఞాన సంప్రదాయమే.. యోగా

- ఇది జీవన విధానం: గవర్నర్ శివప్రతాప్
- మోదీ కృషి ఫలితమే యోగా డే: కిషన్‌రెడ్డి
- దివ్య ఔషధం: రాంచందర్ రావు
- భారత సంస్కృతిలో భాగం..యోగా: లక్ష్మణ్
- పరేడ్ గ్రౌండ్స్‌లో 'యోగా డే కౌంట్‌డౌన్'

అడ్డగుట్ట, జూన్ 20: వేల సంవత్సరాలుగా మానవాళికి ఆరోగ్యకరమైన జీవనం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక సమతుల్యతకు మార్గం చూపిన భారతదేశ సనాతన జ్ఞాన సంప్రదాయమే యోగా అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. యోగా అంటే వ్యాయామం కాదని, ఒక జీవన విధానమని పేర్కొన్నారు. శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమన్వయాన్ని నెలకొల్పే మహోన్నత సాధనమని అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కౌంట్‌డౌన్ యోగా డే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేల మంది విద్యార్థులతోపాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బీజేపీ నేతలు పాల్గొన్నారు. ముఖ్యఅతి?థిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ప్రధాని మోదీ కృషి ఫలితంగా ఐక్యరాజ్య సమితి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించిందన్నారు. గత 12 ఏళ్లుగా వికాస్ బీ - వి సాత్ బీ అనే మంత్రంతో సాంస్కృతిక పునరుజ్జీవంలో నూతన అధ్యాయం ప్రారంభమైందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి, అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం కల్పించిన వ్యక్తి ప్రధాని మోదీ అని గుర్తుచేశారు. మోదీ చొరవతో ఐక్యరాజ్య సమితి అధికారంగా జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగాకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తీసుకొచ్చింది ప్రధాని మోదీనే అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. యువత రోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. మానసిక ఒత్తిడికి యోగా ఒక దివ్య ఔషధ వంటిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అభిప్రాయపడ్డారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల్లో యోగా ఒక భాగమని, యోగా డేను జరుపుకోవడం ప్రతి భారతీయుడికి సంతోషాన్నిస్తుందని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. శారీరక, మానసిక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని అన్నారు.

మోదీ వల్లే భారత్‌కు స్థిరత్వం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన 'ది యాక్సియోస్ షో' ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత్, చైనా, పాకిస్థాన్ అధినేతలపై ట్రంప్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం ప్రపంచంలో మీరు ఇష్టపడే ఇద్దరు అంతర్జాతీయ నాయకులు ఎవరు?' అని యాంకర్ ప్రశ్నించగా... ట్రంప్ ఏమాత్రం సంకోచించకుండా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, భారత ప్రధాని మోదీ పేర్లను చెప్పారు. 'మోదీ అత్యుత్తమ నేత. జిన్‌పింగ్ కూడా గొప్ప నాయకుడే. వీరు 'క్లాసిక్స్'. వీరిద్దరి జీవిత చరిత్రల ఆధారంగా ఎవరైనా సినిమా తీయాలని అనుకుంటే వారి పాత్రలు పోషించడానికి సరిపోయే అంతటి గంభీరమైన వ్యక్తులు హాలీవుడ్‌లో వెతికినా దొరకరు' అని ట్రంప్ అన్నారు. భారత్‌ను నడిపించడంలో మోదీ అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమని ట్రంప్ పేర్కొన్నారు. "భారత్‌ను చాలా కాలంగా గమనిస్తున్నాను. గతంలో ఆరు నెలలు లేదా ఏడాది పాటు ఒకరు ప్రధాని పదవిలో ఉండేవారు. రాజకీయ సంక్షోభాల వల్ల మారిపోయేవారు. మోదీ నాయకత్వంలో భారత్ ఊహించని స్థిరత్వం సాధించింది. 12 ఏళ్లకుపైగా ఆయన అత్యంత పటిష్ఠంగా, స్థిరంగా అధికారంలో కొనసాగుతున్నారు. ఇది సామాన్యమైన విషయం కాదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సంక్షోభాల వేళ ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలను ట్రంప్ అభినందించారు. 'ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ఆయన భారత్‌ను యుద్ధాలకు దూరంగా ఉంచుతున్నారు.

కాలర్ పట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తున్నామంటూనే మరోపక్క లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాండురాంగ కుటుంబంతో పాటు ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఒక్క రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలు కొనుగోలు చేయాలని కాంగ్రెస్ నేతల కాళ్లు పట్టుకోవద్దని, అవసరమైతే వారి కాలర్ పట్టుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతుబంధు ప్రభుత్వం పోయి ప్రస్తుతం రాబందుల ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు.

యూరియా యాప్‌తో ఇబ్బందులు

చేతకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతాంగాన్ని నిలువునా మోసం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. యూరియా యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని పేర్కొన్నారు. సీఎం కేంద్రం కొంటేనే తాము కొనుగోలు చేస్తామని అనడం సరైనది కాదన్నారు. అధికారంలోకి వస్తే అన్ని పంటలకు బోనస్ ఇస్తామని రాహుల్ గాంధీ చెప్పారని.. ఇప్పుడు కేవలం సన్న వడ్లకే అది కూడా కేవలం 7 రకాలకే ఇస్తామని ఈ ప్రభుత్వం మాట మార్చిందని మండిపడ్డారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని రెండు సంవత్సరాలు ఓపిక పట్టాలని, మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమేనని కేటీఆర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ వస్తారని ఆయన రైతుల సమస్యలన్నింటిని తీరుస్తారన్నారు.

రైతుభరోసాను మింగేసిన ప్రభుత్వం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడుసార్లు చెల్లించాల్సిన రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం మింగేసిందని కేటీఆర్ ఆరోపించారు. ఆ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తెచ్చిన రైతుబీమా పథకం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో 7 వేల మంది రైతులకు రైతుబీమా డబ్బులు చెల్లించాల్సి ఉందని, ఎల్ఐసికి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో రైతుబీమా డబ్బులు రావడంలేదని కేటీఆర్ అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసుకుందామని, రాష్ట్ర ప్రజలకు అందించవలసిన పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ వెంట బోథ్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, మాజీ మంత్రులు జోగు రామన్న, ప్రశాంత్‌రెడ్డి, ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఉన్నారు.

ఎస్ఐఆర్‌తో ఓట్లు తొలగిస్తున్నారు!

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోందని, దీనిపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్‌పై ప్రొజెక్టర్ ద్వారా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. వెస్ట్ బెంగాల్, బీహార్‌లో ఓట్లు తొలగించారనే ప్రచారం జరిగిందని అక్కడి మాదిరిగానే ఇక్కడ కూడా జరిగే అవకాశం ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ లో భాగంగా ఓటరు జాబితాను జల్లెడ పట్టే కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ప్రక్రియ లో ప్రతిఒక్కరు పాల్గొనాలని కార్యకర్తలకు సూచించారు. అర్హులైన వారిని జాబితాలో చేర్పించాలని.. చనిపోయిన వారిని తొలగించాలని చెప్పారు. ప్రతి బూత్ లెవల్ కార్యకర్తలు భాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ఒక్క ఓటు కూడా పోవద్దని స్పష్టం చేశారు. సమావేశంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, నాయకులు జాన్సన్ నాయక్, విలాస్ గాదేవార్, కిరణ్ కుమ్రేవార్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

దళాలపైకి 50 క్షిపణులను ప్రయోగించడంతో, వాటిని

ఇజ్రాయెల్ సైన్యం తిప్పికొట్టాయి

(మొదటి పేజీ తరువాయి)

ఈ దాడుల నేపథ్యంలో మరోపక్క ఇజ్రాయెల్ కొంచెం తెలివి ఉపయోగించి, కాల్పుల విరమణకు అంగీకరించాలని ట్రంప్ సూచించారు. హిజ్బుల్లా తిరుగుబాటుదారులు, ఐడీఎఫ్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు వార్తలు వెలువడిన కొన్ని గంటల్లోనే.. ఈ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇద్దరు చిన్నారులతో సహా ఏడుగురు మరణించారు. లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ యుద్ధం.. వారం క్రితం జరిగిన అమెరికా ఒప్పందానికి ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ దాడులు దక్షిణ పట్టణమైన నబాతియే, సమీప గ్రామాలపై జరిగాయని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. శిథిలాల కింద కనీసం ఏడుగురు చిక్కుకుపోయారని పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లో రాత్రికి రాత్రే హిజ్బుల్లా ఇజ్రాయెల్ దళాలపై 50కి పైగా క్షిపణులను ప్రయోగించిందని, దీంతో సైన్యం అక్కడి మిలిటెంట్ గ్రూపును లక్ష్యంగా చేసుకోవడం ప్రారంభించిందని ఐడీఎఫ్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. బారిష్ గ్రామంపై జరిగిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తల్లిదండ్రులు, ఇద్దరు పిల్లలు మరణించారు. అరబ్ సలీం గ్రామంలో, ధ్వంసమైన ఇంటి నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. డూయిర్, కఫర్ రుమ్మన్ గ్రామాలలో జరిగిన డ్రోన్ దాడులలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి, ఒక లెబనీస్ సైనికుడు మరణించారు.

ఇజ్రాయెల్.. సంయమనంతో మెలగాలి :ట్రంప్

కాల్పుల విరమణను ఉల్లంఘించి, హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ దాడులకు దిగడంతో ఆ దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంచెం తెలివితో ప్రవర్తించాలని ఆదేశ ప్రధాని నెతన్యాహుపై ఫైర్ అయ్యారు. హిజ్బుల్లాతో కాల్పుల విరమణకు ఒప్పుకోవాలని తాను స్వయంగా ఇజ్రాయెల్‌ను కోరానని ఓ మీడియాకు ఫోన్‌లో ట్రంప్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇజ్రాయెల్ తాజా దాడుల వల్ల శాంతి ఒప్పందానికి తన దౌత్య ప్రయత్నాలకు ప్రమాదంగా ఉందని ఆయన తెలిపారు. ఈ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ అధికారులతో మాట్లాడినట్లు ట్రంప్ పేర్కొన్నారు. సంయమనం పాటించాలని వారిపై ఒత్తిడి చేశానని, ఘర్షణలు ఇలాగే కొనసాగితే ఒప్పందం బెడిసికొట్టే ప్రమాదం ఉందని వాదించానని చెప్పారు. ప్రశాంతంగా ఉండాలని, కొంచెం బుర్ర వాడి నిర్ణయం తీసుకోవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించినట్లు ఆ మీడియా సంస్థ తెలిపింది. అయితే కాల్పుల విరమణ విషయంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుతో మాట్లాడారో లేదో మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. ఇజ్రాయెల్ మనుగడకు తన విదేశాంగ విధాన నిర్ణయాలు చాలా కీలకమని ట్రంప్ అభిప్రాయ పడ్డారు.

మళ్లీ హోర్ముజ్

జలసంధి మూసివేత

న్యూఢిల్లీ, జూన్ 20: లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడటం, తద్వారా లెబనాన్ ప్రజల ప్రాణాలను హరించడంపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దాడులకు ప్రతిగా హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఆ దేశ అత్యున్నత సంయుక్త సైనిక కమాండ్, ఐఆర్జీసీ ప్రధాన కార్యాలయమైన 'ఖతమ్ అల్-అన్బియా' నుంచి ప్రకటన వెలువడింది. దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను విశ్వాసఘాతుకమని అభివర్ణించింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని ఆరోపించింది. లెబనాన్‌పై దాడులకు ప్రతి తాము తీసుకున్న మొదటి అడుగు ఇదేనని, ముమ్ముందు మరింత దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటామని, పర్యావసానాలు మరింత తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ లెబనాన్ నుంచి ఇరాన్ తక్షణం తన సైనిక దళాలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఇరాన్ తాజా ప్రకటనతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఆందోళనలు నెలకొన్నాయి. ఏదేమైనా, లెబనాన్ విషయంలో ప్రస్తుతం ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానాలు అమెరికాకు కొరకరాని కొయ్యలా తయారయ్యాయనేది మాత్రం వాస్తవం. స్విట్జర్‌లాండ్ వేదికగా త్వరలో శాంతి ఒప్పందాలపై అమెరికా, ఇరాన్ దేశాల ప్రతినిధులు సంతకాలు చేస్తారన్న తరుణంలో లెబనాన్‌పై దాడులు చర్చనీయాంశమయ్యాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

హోర్ముజ్ జలసంధి మూసివేతపై ఇరాన్ ప్రకటనను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తోసిపుచ్చారు. జలసంధి మూతపడినట్లు తమకు అధికారికంగా ఎలాంటి సమచారం అందలేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న 14 అంశాల ఒప్పందం ప్రకారం కాల్పుల విరమణ కొనసాగుతుందనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. జలసంధి ద్వారా ఇంధన నౌకల రాకపోకలు యథావిధిగా సాగుతున్నాయని కూడా ధీమా వ్యక్తం చేశారు.

అలాగే, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ఆధ్వర్యంలో అమెరికన్ బృందం స్విట్జర్లాండ్‌లో శాంతి చర్చలకు రంగం సిద్ధమైంది. ఇరాన్ బృందం కూడా స్విట్జర్లాండ్ చేరుకుంటందని ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయ్ ప్రకటించడం గమనార్హం.

ప్రైవేటు స్కూళ్లు ఎందుకు పెరిగాయ్..

- 90 శాతం ప్రభుత్వ బడులు కూలిపోయే స్థితిలో ఉంటే సీఎం మాటలు విడ్డూరం..
- ఉస్మానియా యూనివర్సిటీకి ప్రకటించిన రూ.1,000 కోట్లు ఏమయ్యాయి..?: రాంచందర్‌రావు

హైదరాబాద్, జూన్ 20: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకు అంత డిమాండ్ అంటే ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు.. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాల్సి వచ్చిందని సీఎం గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేషనలైజేషన్ పేరిట స్కూళ్లను తగ్గించి, మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 90 శాతానికి పైగా ప్రభుత్వ బడులు కూలిపోయే స్థితిలో ఉన్నాయని, విద్యార్థినులకు టాయిలెట్లు, కనీస మౌలిక వసతులు లేవని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రకటించిన రూ.వెయ్యి కోట్లు ఏమయ్యాయని సీఎంను నిలదీశారు. ఓయూలో 'బీ' హాస్టల్ ఇప్పటికే మూతపడగా, 'డీ', 'ఈ' హాస్టళ్లు కూడా కూలిపోయే స్థితికి చేరాయన్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల హాస్టళ్లను తక్షణమే పునర్నిర్మించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం టీచర్లు, ప్రొఫెసర్లు మాట్లాడితే సస్పెండ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని.. అయితే, నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో బొగ్గు కుంభకోణాన్ని కప్పిపుచ్చుకునేందుకే సీఎం రేవంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి టార్గెట్ చేసి ఆరోపణలు గుప్పిస్తున్నారన్నారు. 'సింగరేణిలో 45 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు కుంభకోణాన్ని దాచిపెట్టడంతో పాటు ఈ అవినీతిపై నిజాలు బయటకు రాకుండా అణిచివేయడానికే సీఎం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. తప్పు చేయనప్పుడు బీజేపీ నిజ నిర్ధారణ కమిటీని ఎందుకు అడ్డుకున్నారు?' అని నిలదీశారు. ఈ బొగ్గు దొంగతనం వెనుక ఉన్న అసలు దొంగలెవరో సమాధానం చెప్పాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. కాగా, పారిశ్రామికవేత్త ఫణికుమార్ రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు.

మూతబడిన బడిని తెరిపించిన ప్రజా నాయకుడు!

రంగాసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్.

బీర్ పూర్ జూన్ 20 (ప్రజా తీర్పు)

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం రంగసాగర్ గ్రామ సర్పంచ్ సాగర్. కొన్ని సంవత్సరాల క్రితమే మూతబడి, ఎవరూ పట్టించుకోని రంగసాగర్ ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ తన సొంత బాధ్యతగా భావించి, నిరంతర శ్రమతో తిరిగి పునఃప్రారంభింపజేశారు. నిజమైన ప్రజాప్రతినిధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు వేయడమే కాదు, గ్రామంలోని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా వ్యవస్థను కాపాడటమని నిరూపించారు. మారుమూల గ్రామాల్లోని వెనుకబడిన వర్గాల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే కృతనిశ్చయంతో ఆయన అధికారుల చుట్టూ తిరిగారు. స్థానిక విద్యాశాఖ అధికారి నాగభూషణం ను ఒప్పించి వారి సహకారంతో, స్థానిక ఉపాధ్యాయులు అనిల్ నిరంతర కృషితో, గ్రామానికి మళ్లీ ప్రభుత్వ పాఠశాలను తీసుకువచ్చిన సర్పంచ్ చొరవపై గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామంలో విద్యా జ్యోతిని వెలిగించిన సర్పంచ్ సాగర్ కి రంగసాగర్ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ పాలనలోనే కాకుండా, విద్యా రక్షణలోనూ సర్పంచ్ ముందుండడం తమ అదృష్టమని గ్రామస్తులు కొనియాడారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ సాగర్ స్పష్టం చేశారు.

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 20

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు అమలుకాని హామీలిచ్చి మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను విస్మరించిందని తెలిపారు. 6 గ్యారెంటీలు, 420 హామీలలో రైతులకు సంబంధించిన రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, బోనస్ లాంటి గ్యారెంటీలు, హామీలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజుల్లోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తామని బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి సుమారు 30 నెలలు గడిచినా నేటికి ఒక్క గ్యారెంటీ, హామీని కూడా పూర్తిచేయలేదని విమర్శించారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సరిపోయే విధంగా సాగునీరు, నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేదని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవని తెలిపారు. కనీసం రైతుల నుండి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేని, రైతులకు సరైన సమయంలో యూరియా కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లేదని తెలిపారు. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రశ్నిస్తున్న రైతులను అధికార బలం తో అణిచివేసి అక్రమ కేసులను బనాయించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తమ తీరు మార్చుకుని రైతులకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను, హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయడమే కాకుండా రైతుల నుండి ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అలాగే రైతులకు సరిపడా యూరియాను కూడా సరఫరా చేయాలని, లేని పక్షంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం 24 గంటల కౌంట్‌డౌన్ కార్యక్రమం

పాల్గొన్నా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు బైంసా) జూన్ 20

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం 24 గంటల కౌంట్‌డౌన్ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు పవరామారావు పటేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా,వెంకయ్య నాయుడు, బండారు దత్తాత్రేయ, ఈటల రాజేందర్ తదితర ప్రముఖులు, సహచర ఎమ్మెల్యేలు మరియు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో యోగ ప్రాముఖ్యతపై వక్తలు ప్రసంగిస్తూ, యోగ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానానికి మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగను నిత్య జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యున్నత వైద్యం అందించేలా చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 20(ప్రజాతీర్పు)

జిల్లాలోని పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం ఆయన నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న ఓపీ సేవల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ సగటున నమోదవుతున్న ఓపీ వివరాలతో పాటు, ఏ విభాగాలకు చెందిన చికిత్సల కోసం ఎక్కువ మంది రోగులు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి, రోగులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందించాలని, అవసరమైన వారికి తక్షణమే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోగుల సౌకర్యార్థం వివిధ విభాగాలను సూచించే సైన్ బోర్డులను ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగాన్ని పరిశీలించిన ఆయన, ఇంకా పూర్తి కావాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శారద, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- పిడి ఎస్ యు

పగడాల రామారావు ప్రజాతీర్పు బయ్యారం మండల ప్రతినిధి.)జూన్ 20

బయ్యారం. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలను పరిష్కరించాలని శనివారం స్థానిక మండలంలో ప్రభుత్వ బాలికల పాఠశాల గేట్ దగ్గర పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం మహేష్ కుమార్ మాట్లాడుతూ. మండలంలో బాలికల పాఠశాలలో సోషల్ సబ్జెక్టు సార్ లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది అని అన్నారు ఎంఈఓ వెంటనే ఈ సమస్యను పరిష్కరించే విధంగా చేయాలని అన్నారు . అదేవిధంగా 23 వేల ప్రభుత్వ స్కూల్స్ మూసివేతను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని అన్నారు ప్రవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి అని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్ ఫాస్ట్ ఉ మిల్క్ పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలి.ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ నిర్మించాలి.నూతన క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేయాలీ.సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వాలి.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి.. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు . మండలానికి ఒక రెగ్యులర్ ఎంఈఓ నియమించాలి. స్కూల్ కి ఒక రెగ్యులర్ స్కావెంజర్ ని నియమించారు అని అన్నారు లేనియెడల ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విద్యాసాగర్, రమాదేవి, చైతన్య, వైష్ణవి, శృతి విద్యార్థులు పాల్గొన్నారు

ప్రతి కుటుంబానికి బీమా అవసరం: ఎండీ శేఖర్

ఖానాపూర్,జూన్20 ,(ప్రజా తీర్పు ప్రతినిధి):

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని జీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో సంస్థ ఎండీ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని సూచించారు. 2047 నాటికి దేశంలోని ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోందని తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నమ్మకమైన సేవలు అందిస్తూ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ బైడ్ ఛానల్ ఈడీ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం సురేష్, డీఎం రవి,ఖానాపూర్ బ్రాంచ్ మేనేజర్ వినోద్ కుమార్‌తో పాటు సంస్థ ప్రతినిధులు, ఏజెంట్లు, పాలసీదారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

గణేష్ యువసేన స్వచ్ఛంద సేవ నిధి మానవత్వం.

(పగడాల రామారావు) ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 20

గార్ల. ఆపదలో ఉండగా గణేష్ యువసేన స్వచ్ఛంద సేవ నిధి మానవత్వం చాటుకున్నారు స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం వీకిన గాలి దుమారానికి పుట్టకోట బజారుకు చెందిన బాదం రాము నివాసం ఇంటి పైకప్పు లేచి కూలిపోయినది దీనితో స్పందించిన మండలం గణేష్ యువసేన స్వచ్ఛంద సేవ నిధి ద్వారా బాధిత కుటుంబానికి 5000(. ఐదు వేల రూపాయలు) రూపాయలను ఆ సంఘం సభ్యులు కే రమేష్ కె రాజేష్ గౌరవ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొనిఅందజేశారు.

2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం...

- డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్ నాయక్...

కురవి జూన్ 20 (ప్రజా తీర్పు)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ సంక్షేమం,అభివృద్ధి,సామాజిక న్యాయాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని కాంగ్రెస్ నాయకత్వం విశ్వసిస్తోంది.రైతు సంక్షేమం,మహిళా సాధికారత,యువతకు ఉపాధి అవకాశాలు,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత సన్నబియ్యం,కుటుంబ జీవిత బీమా, విద్య, వైద్యం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్న ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకుంటుంది.అలాగే 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని నవీన్ నాయక్ అన్నారు.వచ్చే ఎన్నికల్లో వంద కి పైగా స్థానాలు గెలిచి మరింత బలమైన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికే ప్రజల ఆశీర్వాదం లభిస్తుందని గుగులోత్ నవీన్ నాయక్ కొనియాడారు.

10 కోట్ల 50 లక్షల నిధులతో గ్రామాల్లో గోదాముల నిర్మాణం

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు బైంసా) జూన్ 20

గ్రామాల్లో రైతాంగానికి ఇబ్బందులు కలుగకుండా పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి ముధోల్ నియోజకవర్గం లోని 35 గ్రామాల్లో ఒక్కో దానికి 30 లక్షల రూపాయల నిధులతో గోదాములను నిర్మించడానికి నిధులు మంజూరు చేయించారు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్.10 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో ఈ పనులు జరగనున్నాయి. ముధోల్ నియోజకవర్గం లో గతంలో ఎన్నడు లేనివిధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.గత పది సంవత్సరాల పాలకుల పాలనలో నియోజక వర్గం వెనుక పడగా, ఎమ్మెల్యే పటేల్ ప్రత్యేక దృష్టి సాధించడంతో పెద్ద మొత్తంలో నిధులు వస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో పనులు వేగవంతంగా,జరుగుతున్నాయి.బాసర మండలంలోని టాక్లి, కిర్గుల్ కే, బైంసా మండలంలోని బిజ్జూర్, వానలపాడ్, మహాగాం, కుంసర, ఇలేగామ్, కుబీర్ మండలంలోని పార్డి బి, పార్డి కే, పల్సి, హంపోలి, కుంటాల మండలంలోని లింబకే, లింబా బి, విట్టాపూర్, పెంచికల్ పాడ్, ఓలా, లోకేశ్వరం మండలంలోని ధర్మోరా, పిప్రి, అబ్దుల్లాపూర్, కనకాపూర్, నరసింహనగర్ తాండ, ముధోల్ మండలంలోని గన్నోరా, ముద్గల్, బోరిగాం, అష్ట, రాంటేక్, నర్సాపూర్ మండలంలోని తిమ్మాపూర్, డోంగు ర్ గావ్, నందన్, తానూర్ మండలంలోని బోరిగావ్ బామ్ని,బొంద్రట్, భోసి, బెల్ తరోడా,గ్రామాల్లో గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి.

అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోనే మణి

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 20

టేకులపల్లి :అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి అంగన్వాడీ టీచర్లను ఎన్నికల విధుల్లో భాగంగా బిఎల్ఓలుగా నియమించడం వల్ల తల్లులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు గోనే మణి ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందాల్సిన సేవలు అంతరాయం కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే అనేక అదనపు పనులతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు తక్షణమే అంగన్వాడీ టీచర్లను బిఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ సిబ్బందికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రూ.18 వేల కనీస వేతనం హామీని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు జి. రాంచందర్, ఇందిరా, సంధ్య, విజయలక్ష్మి, నాగమణి, మమత, విమల, శివకుమారి, పి. సుజాత, నీరజ, కౌసల్య, వై. రాజేశ్వరి, పూర్ణ, సుగుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే వేములవాడ బైపాస్ రోడ్డుకు సరికొత్త వెలుగులు..

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడ అభివృద్ధి
- పనుల పురోగతిని కమీషనర్ లోకేష్ తో పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు
- ప్రమాదాల నివారణకే బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాలు
- పట్టణాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన..
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్న మున్సిపల్ చైర్మన్

(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 20:

వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువులోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అందుబాటులోకి వస్తే చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని, వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించి ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.

నేరాల నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి...

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 20.

పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శకమైన పోలీసింగ్ అందించడశీ , ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించేందు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల పురోగతి, విచారణ విధానం, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచాలని, ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో విచారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, ట్రాఫిక్ చలానాలు, రోడ్డు భద్రతా కార్యక్రమాల అమలును పరిశీలించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, వాహనాల పార్కింగ్ విధానం, ట్రాఫిక్ నియంత్రణ కోసం వినియోగిస్తున్న పరికరాల సామగ్రి పనితీరును తనిఖీ చేశారు. జిల్లాలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తరించాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న "భాతీతీఅజవ భాశ్రీఅజవ" కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రజా సంఘాల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ గారి వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్, ఎస్.ఐ లు సదకర్, కుమారస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎం. పి .డి .ఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనికి చేసిన జిల్లా పరిషత్.అధికారి.బి.నాగలక్ష్మి

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 20

టేకులపల్లి: మండల పరిషత్ కార్యాలయంను జిల్లా పరిశత్ ల అధికారి బి. నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసినారు. మరియు మండలం నందుగలఅందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులతో మరియు ఉపాధి హామీ సిబ్బంది క్షేత్ర సహాయకులు సాంకేతిక సహాయకులతో ప్రభుత్వం పథకాలైన ఇందిరమ్మ హౌసింగ్ పేమెంట్లు వనమహోత్సవం ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ మరుగుదొడ్ల నిర్మాణం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్. కొత్తనియమ నిబంధనలపైసిబ్బందితోసమీక్షనిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్ మండల పంచాయతీ అధికారి విక్రమ్ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి కాళంగి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ తిరుపతి, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికులకు భారీ నష్టం.. మూడు ఎకరాల్లో ఈత తోట బూడిద

కోరుట్ల, జూన్ 20: (ప్రజాతీర్పు)

పట్టణ శివారులోని డి-40 కెనాల్ ఏరియాలో గల కంచి సేను ప్రాంతంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించి పెద్ద మొత్తంలో ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. కంచి సేను ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందుకున్న గౌడ కుల సంఘ నాయకులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించి అనేక ఈత చెట్లు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న దాదాపు 2,000 ఈత చెట్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గీత కార్మికులు, గౌడ కులానికి చెందిన రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నష్టాన్ని అంచనా వేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన గీత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకుని తగిన పరిహారం అందించాలని గౌడ కుల సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గౌడ కుల సంఘ అధ్యక్షుడు తోడేటి విజయ్ గౌడ్, క్యాషియర్ లవ కుమార్, పెద్దమనుషులు శేఖర్, సురేష్, సత్యం, ప్రభాకర్, రవి, శంకర్, అశోక్ తదితరులు, గీత కార్మికులు సంఘటన స్థలంలో పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో వణికిపోతున్న జాబితాపూర్ ప్రజలు..

- ఎస్సీ కాలనీనే టార్గెట్ చేస్తున్నారా..? పోలీసుల నిఘా ఎటు..?
- న్యూ ఎస్సీ కాలనీలో మరో చోరీ.. భయాందోళనలో గ్రామస్థులు..
- రాత్రి పహారా, నిఘా పెంచాలని ప్రజల డిమాండ్

(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్20

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో వరుస దొంగతనాల ఘటనలు ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా న్యూ ఎస్సీ కాలనీని లక్ష్యంగా చేసుకుని చోరీలు జరుగుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున నక్క గంగు ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు సమాచారం. ఇటీవల గ్రామంలో వరుసగా చోటుచేసుకుంటున్న దొంగతనాలతో ప్రజలు రాత్రివేళ భయంతో గడుపుతున్నారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఎస్సీ కాలనీలోనే వరుసగా చోరీలు జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రి పహారాను మరింత కట్టుదిట్టం చేయడం, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టడం, తరచూ పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. "ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత. వరుస దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచి ప్రజలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం

హుస్నాబాద్ జూన్ 20 ప్రజా తీర్పు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 21న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే నీట్ రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న ఒక ప్రకటనలో తెలియచేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, తమ ఇళ్ల నుండి పరీక్షా కేంద్రాల వరకు, తిరిగి ఇంటికి చేరుకోవడానికి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక ఉచిత ప్రయాణ సదుపాయం సంస్థకు చెందిన ఏసీ సర్వీసులు మినహాయించి అన్ని బస్సులలో అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ హుస్నాబాద్ డిపో తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

నీట్ (యూజీ)--2026 పరీక్ష

అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి :

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి హాజరు కావాలి. అన్ని ఏర్పాట్లు పూర్తి.

(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్) జూన్ 20

మెదక్ జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:

ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు. ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్‌పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్‌కార్డ్ సైజ్ ఫోటో. పారదర్శక (ట్రాన్స్‌పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

పాటించాల్సిన సూచనలు: (ణశీ'ం)

అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి. పరీక్షా కేంద్రంలో ఎన్‌టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

నిషేధిత వస్తువులు: (ణశీత్'ం)

స్వంత పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు తీసుకురావద్దు. ఓఎంఆర్ షీట్‌పై అనవసర గుర్తులు చేయరాదు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు. పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం (ఙుఅఎఅఎఘ్‌బతీవ) రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీట్ (యూజీ)--2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ఉద్యమ పితామహుడు ... జయశంకర్ సార్ వర్ధంతి

- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 20:

తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ఆయన భావజాల వ్యాప్తి, పట్టుదల, త్యాగాలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలకపాత్ర పోషించాయని, జయశంకర్ సార్1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లా (నాటి వరంగల్) ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారని, 1952 నాటి ముల్కీ ఉద్యమం నుండి మొదలుకొని, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రతి దశలోనూ తన గళాన్ని వినిపించారని, తెలంగాణ ప్రాంతానికి నీటిపారుదల, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించారని, చిన్న రాష్ట్రాల వల్లనే అభివృద్ధి సాధ్యమని సార్ నమ్మారని, కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా పనిచేశారని, విద్యావేత్తగా ఎంతోమంది విద్యార్థులను భావజాల స్ఫూర్తితో తీర్చిదిద్దారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, రాజకీయ సమానత్వం కోసం పోరాడారని, 2011 జూన్ 21న తుదిశ్వాస విడిచారని, తెలంగాణ ప్రజల హృదయాలలో "తెలంగాణ జాతిపిత"గా ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులు' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, ఫిట్నెస్ పోలీస్ శాఖకు మూలాధారం

- వీక్లీ పరేడ్‌తో పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వం
- ఆరోగ్య పరిరక్షణతోనే సమర్థవంతమైన విధినిర్వహణ
- విధినిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం
- వీక్లీ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 20(ప్రజాతీర్పు):

నిర్మల్ జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్, జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, స్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు.

సిబ్బందికి చేయవలసిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. మరియు రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్నొయించు కోవాలన్నారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మరియు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ పరేడ్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ డిఎస్పీశ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధనరెడ్డి, కృష్ణ, సమ్మయ్య, రిజర్వ్ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నర్సంపేట్, జూన్ 20, ప్రజా తీర్పు ప్రతినిధి:

బాలాజీ విద్యా సంస్థల్లో భాగమైన అక్షర ధా స్కూల్ మరియు బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో దివి 20-6 2026 న అంతర్జాతీయ యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ఏవనజహాజరయ్యారు .ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యోగ ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రతి రోజు విద్యార్థులు యోగా చేయడం ద్వారా ఏకాగ్రత క్రమశిక్షణ పెరుగుతాయని, ఆరోగ్యకరమైన జీవితానికి యోగ ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలోనూ డఫోడిల్స్ సత్తా

- 33 మంది క్యాడెట్లకు 'ఏ' సర్టిఫికెట్లు
- కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎస్. రామ్‌ధురై చేతుల మీదుగా అందజేత
- డఫోడిల్స్ చైర్మన్ చింతల నరేందర్‌ను అభినందించిన కమాండింగ్ ఆఫీసర్

నర్సంపేట, జూన్ 20 , ప్రజా తీర్పు ప్రతినిధి

విద్యలో అగ్రస్థానంలో నిలుస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్న నర్సంపేట డఫోడిల్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. వరంగల్‌లోని 10(ం) బెటాలియన్ ఎన్‌సీసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డఫోడిల్స్ పాఠశాలకు చెందిన 33 మంది ఎన్‌సీసీ క్యాడెట్లకు 'ఏ' సర్టిఫికెట్లను కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎస్. రామ్‌ధురై చేతుల మీదుగా అందజేశారు.ఎన్‌సీసీ శిక్షణలో ప్రతిభ, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను ప్రదర్శించినందుకు క్యాడెట్లకు ఈ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఒకే పాఠశాల నుంచి 33 మంది క్యాడెట్లు 'ఏ' సర్టిఫికెట్ సాధించడం డఫోడిల్స్ పాఠశాలలో అందిస్తున్న శిక్షణా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది అభినందిస్తూఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎస్. రామ్‌ధురై మాట్లాడుతూ....ఎన్‌సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించే గొప్ప వేదిక అని డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు ఎన్‌సీసీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమని విద్యతో పాటు ఎన్‌సీసీ, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతున్న డఫోడిల్స్ చైర్మన్ చింతల నరేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తి, సేవాభావం పెంపొందించడంలో పాఠశాల చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో డఫోడిల్స్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ..విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశసేవా భావం కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే డఫోడిల్స్ లక్ష్యమని ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు జీవితంలో ఉన్నత అవకాశాలు లభిస్తాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఎన్‌సీసీలో ప్రతిభ చాటేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో పీఐ స్టాఫ్ కమలాకర్, అభిజీత్ జె., ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు, క్యాడెట్లు పాల్గొన్నారు. సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

బీసీ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ కు బెదిరింపు

ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

బీసీ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్

నర్సంపేట్, జూన్ 20, ప్రజా తీర్పు ప్రతినిధి:

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను నర్సంపేట పట్టణానికి చెందిన సలేంద్ర రాజు అనే వ్యక్తి గురువారం రాత్రి సమయంలో ఫోన్ చేసి ఇష్టానుసారంగా నానా బూతులు తిట్టడంతో పాటు నా దగ్గర రౌడీ షీటర్లు ఉన్నారు నిన్ను కిడ్నాప్ చేసి చంపేస్తా అని బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు వల్ల మా నాయకునికి ప్రాణహాని ఉందని అన్నారు. కావున పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్, కార్యదర్శులు నూనె రంజిత్ కుమార్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

ఎల్నినో ప్రభావం దృష్ట జె చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ప్యాకేజ్ -5 ఎల్ఎంసి డిసి-3 కెనాల్ ను వెంటనే పూర్తి చేసి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి

నర్సంపేట్, జూన్ 20, ప్రజా తీర్పు ప్రతినిధి:

ఈరోజు తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడినారు. జె చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ప్యాకేజ్-5 రావీజ ణజ-3 కెనాల్ గత ఏడు సంవత్సరాలుగా నిర్మాణానికినోచుకోలేదన్నారు. ఈ రాబోయే సీజన్లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలు ఎండిపోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తాత్కాలికంగా నిర్మాణం చేపట్టి కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామం నుండి దబ్బరిపేట, మేడపల్లి ,రామారావు తండా ,నర్సంపేట మండలంలోనినర్సింగాపురం,ఇటుకలపల్లి ,ఆకుల తండా, ఎనగల్తండా,ముత్తూజిపేట, రాజుపేట చెరువులల్లోకి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని పంటలు లేని సమయంలో కెనాల్ పూర్తి చేసి ఈ సీజన్కు సాగునీరు అందేటట్టు ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ మరియు ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే నిర్మాణం చేపట్టాలని యుద్ధ ప్రాతిపదికనా కెనాల్ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గొర్రె మొగిలి,నూకల మరి సదానందం, బోనగిరి సారన్న ,గొర్రె మొగిలి, బుసాని నరసింహస్వామి,ఇటుకలపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు లింగదారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కామోల్ లో వార్డు సభ్యునికి అవమానం

(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 20

నిర్మల్ జిల్లా బైంసా మండలం కేంద్రం లోని కామోల్ గ్రామం లోని సర్వసభ్య సమావేశం నుండి గల్లా పట్టి గెంటివేత సర్పంచ్, కార్యదర్శి కుమ్మక్కై,తనను అవమానించా రంటూ.వార్డ్ మెంబర్ ఆరోపణ బైంసా మండల పరిధిలోని కామాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యునికి ఘోర అవమానం జరిగింది.శనివారం గ్రామ సర్పంచ్ చింత చిన్నయ్య అధ్యక్షతన,పంచాయతీ కార్యదర్శి కూరె శివానంద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎనిమిదవ వార్డు సభ్యునిగా ఎన్నికైన షాపురం విట్టల్ హాజరయ్యారు.సమావేశంలో గత ఎనిమిది నెలల కాలంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ఆరా తీస్తూ పంచాయతీకి ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలను తమకు వివరించాలని సర్పంచ్ మరియు కార్యదర్శిని ప్రశ్నించడం జరిగింది.దీంతో వారు అసహనానికి లోనయ్యారు.ఇంతలోనే ఈ సమావేశానికి అనుమతి లేని మొండెల రాజారెడ్డి,ధర్మారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి నువ్వేందిరా ప్రశ్నించేది? నీకేందిరా సమాధానం చెప్పేది? అంటూ పరుష పదజాలంతో బూతులు తిడుతూ,రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వార్డు సభ్యుడైనటువంటి షాపురం విట్టల్ ను గల్లా పట్టి గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బయటకు గెంటేశారు.దీంతో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన తనకు జరిగిన అవమానాన్ని వివరిస్తూ వార్డు సభ్యుడు విట్టల్ ఎంపీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఒక మంచి ఆలోచనతో యువకుడైన నేను గత సర్పంచ్ ఎన్నికలలో వార్డు మెంబర్ గా పోటీ చేసి ఎనిమిదవ వార్డు సభ్యునిగా గెలుపొందడం జరిగిందని పేర్కొన్నారు.తనను నమ్మి ఓట్లేసి గెలిపించిన నా గ్రామస్తులకు జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశంతోనే గ్రామంలోని అభివృద్ధి పనుల వివరాలను అడగడం జరిగిందని పేర్కొన్నారు.నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కై సమావేశానికి అనుమతి లేని వ్యక్తులను సమావేశానికి అనుమతించి వారిచేత నన్ను గల్లా పట్టి బయటకు గెంటి వేయించి అవమానించటం ఎంతవరకు సమంజసం? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.తనకు జరిగిన అవమానం పై జిల్లా పంచాయతీ అధికారికి సైతం ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

ఆరేళ్ల భూ వివాదానికి తెర..

లోక్ అదాలత్‌లో తండ్రి-కొడుకుల సయోధ్య

కోరుట్ల జూన్ 20 (ప్రజాతీర్పు)

ఆస్తి వివాదాల కారణంగా కుటుంబ బంధాలు దెబ్బతింటున్న తరుణంలో, తండ్రి-కొడుకుల మధ్య ఆరేళ్లుగా కొనసాగుతున్న భూ వివాదం లోక్ అదాలత్ వేదికగా సయోధ్యతో పరిష్కారమైంది. న్యాయవాదుల చొరవతో ఇరువర్గాలు రాజీకి రావడంతో కుటుంబంలో మళ్లీ అనుబంధం చిగురించింది.మనెగూడం ప్రాంతానికి చెందిన ఆర్మూర్ మానాల భీమయ్య తనకు చెందిన 3 ఎకరాల 30 గుంటల భూమిని గతంలో తన కుమారుడు ఆర్మూర్ భీమయ్యకు సేల్‌డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేశారు. అయితే ఒప్పందం ప్రకారం తల్లిదండ్రుల పోషణ, వైద్య ఖర్చులు మరియు వారి బాగోగులు చూసుకోవాల్సి ఉండగా, ఆ బాధ్యతలను కుమారుడు సక్రమంగా నిర్వర్తించడం లేదని ఆరోపిస్తూ తండ్రి కోర్టును ఆశ్రయించారు. భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తిరిగి తన పేరిట మార్చాలని కోరుతూ దాఖలైన ఓఎస్ నెం.112/2020 కేసు కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దాదాపు ఆరేళ్లుగా కొనసాగుతోంది.ఈ నెల 20న నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కె. పావని బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై రాజీ మార్గంలో కేసుల పరిష్కారానికి సహకరించాలని కోరారు. దీంతో వాది తరఫు న్యాయవాది భీమనాతి రఘు, ప్రతివాది తరఫు న్యాయవాది బోయిని సత్యనారాయణ చొరవ తీసుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపి వివాద పరిష్కారానికి కృషి చేశారు. రాజీ ఒప్పందం ప్రకారం కుమారుడు భీమయ్య తల్లిదండ్రుల పోషణ కోసం నెలకు రూ.8 వేల భత్యం అందించడంతో పాటు వారి ఆలనాపాలన, వైద్య ఖర్చులు భరించేందుకు అంగీకరించారు. అలాగే తన సోదరి లతకు రూ.6.50 లక్షలు చెల్లించడంతో పాటు తండ్రి నుంచి పొందిన భూమిలో 4 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి కూడా అంగీకరించారు. లోక్ అదాలత్‌లో న్యాయమూర్తి సమక్షంలో సోదరి లతకు రూ.5.50 లక్షల చెక్కు, రూ.1 లక్ష నగదు అందజేశారు. దీంతో ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న కుటుంబ వివాదానికి శాశ్వత పరిష్కారం లభించింది.ఈ సందర్భంగా న్యాయమూర్తి కె. పావని మాట్లాడుతూ, "రాజీ మార్గమే రాజమార్గం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం ద్వారా కుటుంబ బంధాలను కాపాడుకోవచ్చు" అని పేర్కొన్నారు.తండ్రి-కొడుకుల మధ్య వివాదాన్ని రాజీతో పరిష్కరించేందుకు కృషి చేసిన న్యాయవాదులను పలువురు అభినందించారు. లోక్ అదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ తాగునీటి సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, ఏజీపీ రాజేష్ ఖన్నా, ఉమా రమేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై ఓరియంటేషన్ కార్యక్రమం

కోరుట్ల జూన్ 20 (ప్రజాతీర్పు)

కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఇబ్రహీంపట్నం, కోరుట్ల మండలాలకు చెందిన ఎంపిక చేసిన ఐదు గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (క్వాలిటీ జీపీడీపీ) తయారీపై ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, వర్షకొండ, కోమటికొండాపూర్ గ్రామపంచాయతీలు, కోరుట్ల మండలంలోని నాగులపేట్, సంగెం గ్రామపంచాయతీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామాల అవసరాలను గుర్తించి, డేటా ఆధారితంగా ప్రజల భాగస్వామ్యంతో నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామ స్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించడానికి జీపీడీపీ కీలక సాధనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై అవగాహన పెంపొందించుకుని, వాటిని సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీజీజీ కన్సల్టెంట్ మనోజ్, డీపీఓ మదన్ మోహన్, డీఎల్‌పీఓలు, కోరుట్ల ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో గణేష్, ఎంపీవో రాజశేఖర్, వివిధ మండలాల ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొహరం పీర్ల పండుగ జూన్ 27న నిర్వహించాలి - కోరుట్ల పోలీసులు

కోరుట్ల జూన్ 20 (ప్రజాతీర్పు)

రాబోయే మొహరం (పీర్ల) పండుగ సందర్భంగా కోరుట్ల పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లో శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఎం. చిరంజీవి సూచించారు.ఈ సందర్భంగా పీర్ల నిర్వహణ కమిటీ సభ్యులతో పోలీస్ అధికారులు సమావేశమై పండుగ నిర్వహణపై కీలక సూచనలు చేశారు. మొహరం పీర్ల పండుగను ఈ నెల 27వ తేదీ శనివారం రోజునే నిర్వహించాలని స్పష్టం చేశారు. కొన్ని గ్రామాలు, ప్రాంతాల్లో జూన్ 26వ తేదీ శుక్రవారం పండుగ నిర్వహించే అవకాశం ఉందని సమాచారం అందడంతో సంబంధిత కమిటీ సభ్యులను పిలిపించిని అవగాహన కల్పించినట్లు తెలిపారు.పండుగ సందర్భంగా హిందూ, ముస్లిం సోదరులు పరస్పర సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. అలాగే గ్రామ సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు తమ తమ ప్రాంతాల్లో మొహరం పీర్ల పండుగను జూన్ 27వ తేదీ శనివారం రోజునే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శాంతి, సామరస్యాలను కాపాడుతూ పండుగను విజయవంతం చేయడంలో ప్రజలందరూ సహకరించాలని పోలీసులు కోరారు.

ఖానాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్.. 439 కేసుల పరిష్కారం

ఖానాపూర్, జూన్ 20(ప్రజా తీర్పు ప్రతినిధి):

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఖానాపూర్ కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి బి.సి. నిఖిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిమినల్, సివిల్, ఎం.సి., డి.వి.సి., పి.ఎల్.సి. బ్యాంకు సంబంధిత మొత్తం 439 కేసులు పరస్పర రాజీ ద్వారా పరిష్కారమయ్యాయి.ఈ సందర్భంగా జడ్జి బి.సి. నిఖిత మాట్లాడుతూ, కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని తక్కువ సమయంలో, ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా న్యాయం పొందాలని సూచించారురాజీ మార్గమే రాజమార్గం" అని పేర్కొంటూ, వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదిక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ అడ్వకేట్ బెంచ్ సభ్యులు ఎస్.కె. షబ్బీర్ పాషా,జి. నరేంద్రనాథ్, ఎం.ఎల్.ఎస్.సి. ఖానాపూర్‌కు చెందిన సి.హెచ్. చంద్రకాంత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల చిత్తారి నగర్‌లో అక్రమ నిర్మాణాల కలకలం..!

నిద్రలో టౌన్ ప్లానింగ్ శాఖ?

- ప్రభుత్వ ఆదాయానికి గండి..అనుమతి ఒకటి... నిర్మాణం మరొకటి.బోడుప్పల్ సర్కిల్ లో అక్రమ కమర్షియల్ సెటర్ల మహా దందా..!

బోడుప్పల్ సర్కిల్ / జూన్ 20 (ప్రజాతీర్పు)

మల్కాజిగిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. బొల్లిగూడెం ప్రధాన రహదారి సమీపంలోని బాల చిత్తారి నగర్ చర్చ్ పక్కన రెసిడెన్షియల్ భవనాల పేరుతో అనుమతులు పొంది భారీ కమర్షియల్ సెటర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి.నిబంధనల ప్రకారం నివాస గృహాల నిర్మాణానికి అనుమతులు పొందిన భవనాలను వాణిజ్య అవసరాలకు అనుగుణంగా నిర్మించడం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులు, పన్నులు ఎగ్గొట్టబడుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే భారీ స్థాయిలో కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలు స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా..? లేక మరేదైనా కారణమా..? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి."ఏదో ఒక అనుమతి ఉంటే చాలు... ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టొచ్చు" అనే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాలు నిర్మించడం పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధమని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై వెంటనే దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఈ వ్యవహారంలో అధికారుల పాత్రపై కూడా విచారణ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు.. సెక్షన్ 144 అమలు

- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- పరీక్ష నిర్వహణ ఏజెన్సీ చూపిన నిబంధన ప్రకారం పరీక్షకు హాజరు కావాలి.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 20

జూన్ 21వ తేది ఆదివారం రోజున సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించే రీ-నీట్ పరీక్షల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పరీక్ష కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు సంబంధిత అధికారులతో కలిసి భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 144 (163 దీచీూా యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎన్ టి ఏ చూపిన నిబంధనల ప్రకారం హాజరు కావాలని సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫైర్ సంబంధ వస్తువులు, సెల్ ఫోన్స్ అనుమతి లేదు అని అన్నారు. ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు, నీట్ పరీక్ష నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

లోక్ అదాలత్‌లో ఒక్కటైన దంపతులు రాజీమార్గమే రాజమార్గం

- న్యాయమూర్తి యేగి జానకి

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్)జూన్20

ధర్మపురి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 67 క్రిమినల్ కేసులు, 562 పెట్టి కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా గౌరవ న్యాయమూర్తి యేగి జానకి మాట్లాడుతూ, "రాజీమార్గమే రాజమార్గం" అని పేర్కొంటూ, ప్రజలు తమ వివాదాలను పరస్పర అవగాహనతో రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. రాజీ ద్వారా ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు కోర్టులపై భారం కూడా తగ్గుతుందని అన్నారు. లోక్ అదాలత్ సందర్భంగా విడివిడిగా ఉంటున్న ఒక దంపతులు కౌన్సిలింగ్ అనంతరం తిరిగి కలిసి జీవించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి యేగి జానకి వారిని అభినందిస్తూ, పరస్పర గౌరవం, అవగాహనతో సంతోషకరమైన కుటుంబ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఒక కుటుంబం మళ్లీ ఒక్కటవడం లోక్ అదాలత్ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాం నరసింహారెడ్డి, ధర్మపురి ఎస్ఐ మహేష్, వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్, బుగ్గారం ఇన్‌చార్జ్ ఎస్ఐ రవీందర్, ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జాజాల రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందేల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణరెడ్డి, అప్పాల నిరంజన్, రౌతు రాజేష్, న్యాయవాదులు బత్తిని ఇంద్రకరణ్, కలమడుగు హరిప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ భీష్మాచారి, ఇతర న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతం

కూకట్ పల్లి,జూన్ 20(ప్రజాతీర్పు)

మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్ 2140/2006)ఆధ్వర్యంలో 2026 జూన్ 20వ తేదీ శనివారం నిర్వహించిన సాధారణ సభ్యుల సమావేశం (జనరల్ బాడీ మీటింగ్) విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు, సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కాలనీ సభ్యులందరికీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నికలను నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు.ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సభ్యులు సూచించారు.ఎన్నికల తేదీ, ఎన్నికల ప్రక్రియ, నామినేషన్లు ఇతర పూర్తి వివరాలను తదుపరి 24 గంటలలో ప్రకటిస్తామని మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం వెల్లడించింది.కాలనీ అభివృద్ధి కోసం సభ్యులందరూ ఇదే విధంగా సహకరించాలని కార్యవర్గం కోరింది.

మహిళా సర్పంచ్‌కు కేంద్ర మంత్రి సత్కారం

రామడుగు, జూన్ 20 (ప్రజాతీర్పు ప్రతినిధి)

ఆత్మనిర్భర్ మహిళా పంచాయత్ పోటీలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించి కరీంనగర్ పార్లమెంట్ పరిధికి గర్వకారణంగా నిలిచిన రామడుగు మండలం కొరటపల్లి గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గ్రామాలే దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలని, గ్రామ స్థాయిలో మహిళా నాయకత్వం బలపడటం అభినందనీయమని అన్నారు. కొరటపల్లి గ్రామం సాధించిన ఈ విజయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌కు సన్మానం జరిగిన సందర్భంగా కొరటపల్లిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించడం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో కొరటపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలం కాపాడండి తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బీజేపీ నాయకులు

(పటాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి) జూన్ 20

తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలం కాపాడండి అంటూ జిన్నారం తహసీల్దార్ అంథోనికి బొల్లారం బీజేపీ నాయకులు వినతిపత్రం అందచేశారు.బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప గడ్డ(బీరప్ప బస్తి) లో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 284 లోని 0.27 ఎకరాల తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన స్థలం ఉంది. ఇప్పుడు ప్రస్తుతం ఈ స్థలం అన్యాక్రాంతం అయ్యింది. కొంతమంది వ్యక్తులు అట్టి స్థలం ఆక్రమించి తమ స్వలాభం కోసం ఉపయోగం చేస్తున్నారు ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం కబ్జా నుండి కాపాడలని జిన్నారం తహసిల్దార్ ని కోరుతున్నాము. ఇలాంటి స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు వ్యాపారం చేయడం పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి, బొల్లారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి పాల్గొన్నారు

బి ఎల్ వో ఎస్ ఐ ఆర్ మీటింగులో బిజెపి శ్రేణులు

(జంగ మహేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి)ధర్మారం ,జూన్ ,20,

ధర్మారం మండలం కేంద్రంలోని వైశ్య భవన్ లో ఈరోజు బిజెపి బి ఎల్ ఓ ఎస్ ఐ ఆర్ మీటింగ్ లో ధర్మారం మండలం బిజెపి అధ్యక్షుని ఆధ్వర్యంలో ముఖ్య అతిథి కొమ్ము రాంబాబు హాజరై మాట్లాడుతూ ప్రతిబూతు నుండి ఒకరి చొప్పున తీసుకొని ఓటర్ లిస్టును ప్రక్షాళన చేస్తూ చనిపోయిన ఓట్లు తీస్తూ డబ్బులు ఉన్న ఓట్లు తీసి బాధ్యత బిఎల్ఓ 2 మీదనే ఉంటది అని చెప్పినారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి సందనవేణి వేణి లక్ష్మణ్, మండల జనరల్ సెక్రెటరీ దేవి రాజలింగు గోనె సాయి, మండల ఉపాధ్యక్షులు దేవి కొమరేష్, యువ మోర్చా మాజీ మండల అధ్యక్షులు , కొలిపాక మణికంఠ, మాజీ ఐటీ సెల్ అధ్యక్షులు కేశినేని నాగరాజు,ఐటీ సెల్ ఇన్చార్జి కొక్కుల బాలకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు నాడ మల్లేశం, సాగంటి నరసయ్య, అట్లా రాజేందర్ రెడ్డి, దండవేణి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు

- సమాచార హక్కు చట్టం కమిషన్ సభ్యులను కలిసిన టీపీసీసీ నాయకుడు పెర్క శ్యామ్

(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 16 (ప్రజా తీర్పు):

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి అందిన పెండింగ్ ఆర్టీఐ దరఖాస్తులపై సమగ్రంగా సమీక్షించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకుడు, జననేత పెర్క శ్యామ్ సమాచార హక్కు చట్టం కమిషన్ సభ్యులు అయోధ్య రెడ్డి, దేశాల భూపాల్, శ్రీనివాసరావు, పర్వీన్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడం, సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిపారు. ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన పాలన అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఫస్ట్ అడిషనల్ జడ్జిని కలిసిన డీసీపీ భాస్కర్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 20

శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మంచిర్యాల ఫస్ట్ అడిషనల్ జడ్జి ఎల్. శ్రీనివాస్ నాయక్ మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అవగాహనతో, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా న్యాయవ్యవస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు చేపడుతున్న చర్యలు, లోక్ అదాలత్ ప్రాముఖ్యత తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అధికారులు జడ్జితో కొద్దిసేపు సమావేశమై న్యాయపరమైన అంశాలు,ప్రజా ప్రయోజన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల టౌన్ సీఐ ప్రమోద్‌రావు, మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ ద్వారా భారీ సంఖ్యలో కేసుల పరిష్కారం

కూకట్పల్లి , జూన్ 20,(ప్రజాతీర్పు) :

మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం రోజు కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ (నేషనల్ లోక్ అదాలత్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు , 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ రామ్ ప్రసాద్ , ఇతర న్యాయమూర్తులు, డీసీపీ రితి రాజ్ మరియు వారి బృందం, కూకట్‌పల్లి కోర్టు జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్ మరియు కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులకు సంబంధించిన లిటిగెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పర అవగాహనతో అనేక కేసులు విజయవంతంగా పరిష్కారం కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు,లిటిగెంట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నేషనల్ లోక్ అదాలత్ విజయవంతం చేశారు.

2.5 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- లంబాడా జాతిని ఎస్టిలో కలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీదిలిదొంతి మాధవరెడ్డి.
- తండాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

నర్సంపేట జూన్ 20 ప్రజా తీర్పు

నర్సంపేట మండలంలోని ఇప్పల్ తండా , ఏనుగుల తండా, కొండ సముద్రం తండ లతోపాటు చుట్టుపది గ్రామాలకు ఉపయోగపడే విధంగా రెండున్నర కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇప్పల్ తండాలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి శిలాఫలకం వేసి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా గ్రామాలకు, తండాలకు విద్యుత్ సౌకర్యం కోసం సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని నియోజకవర్గంలో ఈ సంవత్సరం ఐదు సబ్ స్టేషన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని ముందస్తుగా ఇప్పల తండ గ్రామంలో భూమి పూజ చేస్తున్నామని అన్నారు. తండాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని 50 సంవత్సరాల క్రితం లంబాడ జాతిని ఎస్టిలో చేర్చి లంబాడ జాతి అభివృద్ధికి పాటుపడింది ఇందిరమ్మ, ఇందిరమ్మ ప్రభుత్వం ,కాంగ్రెస్ పార్టీ అని లంబాడ జాతిలో ఈరోజు రాజకీయ చైతన్యం, ఉన్నత పదవులు గాని, ఉన్నత విద్యాగాని ఉన్నత ఉద్యోగాలు కానీ సాధించారంటే అది కాంగ్రెస్ పార్టీ వారికి అందించిన చేయూత అని తద్వారా లంబాడజాతి అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లంబాడా జాతికి చేసిన సేవకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పది కాలాలపాటు కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గ్రామ సర్పంచ్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ కేసులతో మా కుమారుడిని జైలుకు పంపించారు

- తల్లిదండ్రుల ఆరోపణ
- న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందన్న సాయి చరణ్ కుటుంబ సభ్యులు

(దుర్గం నగేష్, ప్రజాతీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 20 :

జిల్లాలో సంచలనం రేకెత్తించిన ఈర్ల సురేందర్ కుమారుడు బావిలో పడి మృతి చెందిన ఘటనకు సంబంధించి తమ కుమారుడు సాయి చరణ్‌ను అక్రమంగా కేసులో ఇరికించి జైలుకు పంపించారని అతని తల్లిదండ్రులు కుక్క రవి, అనురాధ ఆరోపించారు. శనివారం జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

వారి కథనం ప్రకారం, సుమారు ఏడు నెలల క్రితం బంధంపల్లి సమీపంలో ఈర్ల సురేందర్ కుమారుడు బావిలో పడి మృతి చెందాడని, ఆ ఘటనకు తమ కుమారుడు సాయి చరణ్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా, వ్యక్తిగత ప్రభావంతో తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. "మా కుమారుడిని అన్యాయంగా కేసుల్లో ఇరికించి జైలుకు పంపించారు. రాజకీయ, ఆర్థిక పలుకుబడిని ఉపయోగించి ఎన్ని కేసులు నమోదు చేసినా మాకు న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చి మా కుమారుడికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం" అని వారు పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు న్యాయస్థానం విచారణలో వెల్లడవుతాయని, చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని సాయి చరణ్ తల్లిదండ్రులు తెలిపారు.

2.5 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

నర్సంపేట జూన్ 20 ప్రజా తీర్పు

నర్సంపేట మండలం ఇప్పల్ తండ,ఏనుగుల తండ,కొండ సముద్రం తండ లతోపాటు చుట్టూ 10 గ్రామాలకు ఉపయోగపడే విధంగా రూ. 2.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు,అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,లంబాడా జాతిని షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ) జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,విద్యుత్,రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే, "తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం" అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు సన్మానం

- అభినందించిన హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్ జూన్ 20 ప్రజాతీర్పు

హుస్నాబాద్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ..పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన ఆడిచర్ల అక్షయ 569, ఐలేని సహస్ర 567, మొలుగూరి శ్రీదేవి 562, కడారి వెన్నెల 562 లను అభినందించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, హుస్నాబాద్ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత పదవులను అధిరోహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యలోనే కాకుండా సమాజ సేవలో కూడా ముందుండి ఆదర్శప్రాయులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

రోడ్ల ఇరువైపులా వ్యాపార ప్రకటనల బోర్డులు - వాహనదారులకు ఇబ్బందులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 20 ప్రజాతీర్పు ప్రతి నిధి

ఎల్లారెడ్డిపేట మండలంతో పాటు గొల్లపల్లి, వెంకటాపూర్ గ్రామాల ప్రధాన రహదారుల వెంట పలువురు వ్యాపారవేత్తలు నిబంధనలకు విరుద్ధంగా భారీ సైన్ బోర్డులు, ప్రకటన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రహదారులకు ఆనుకుని ఇష్టానుసారంగా బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల సిరిసిల్ల--కామారెడ్డి మార్గంలో ప్రయాణించే వాహనదారులకు దృశ్యమానత తగ్గి, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని వారు తెలిపారు. ముఖ్యంగా మలుపులు, కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డుల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఆర్ అండ్ బి (=ఉదీ) అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా ఉన్న ప్రకటన బోర్డులపై అధికా6రులు చర్యలు తీసుకుని, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బోడుప్పల్లో మత్తు పదార్థాల విక్రయాల మీద అవగాహన సదస్సు

- బోడుప్పల్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్..ముఖ్యఅతిథిగా మేడిపల్లి జోన్ డ్రగ్ ఇన్స్పెక్టర్ అంబేద్కర్ పొట్ట పెంజర.

బోడుప్పల్ / జూన్ 20. (ప్రజాతీర్పు)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో, మత్తు పదార్థాల విక్రయాల మీద అవగాహన సదస్సు అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి గా మేడిపల్లి జోన్ డ్రగ్ ఇన్స్పెక్టర్ అంబేద్కర్ పొట్ట పెంజర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...మత్తు పదార్థాల విక్రయాలు ప్రిస్క్రిప్షన్ లేనిదే అల్పరాజోలుమ్ టాబ్లెట్స్, ట్రమడోల్ టాబ్లెట్స్, ఇంజక్షన్స్ ఇవ్వద్దని, అబార్షన్ కిట్లు ఇల్లీగల్ గా అమ్మోద్దని డ్రగ్ డిపార్ట్మెంట్ సూచనలు మేరకు నడుచుకొని వ్యాపారాలు జాగ్రత్తగా చేసుకోవాలని డ్రగ్ డిపార్ట్మెంట్ కి సహకరించి తద్వారా మత్తుమందు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలనీ డ్రగ్ ఇన్స్పెక్టర్ సూచించారు. ఇంత భారీ ఎత్తున సదస్సును నిర్వహించడాన్ని బోడుప్పల్ కెమిస్ట్రీస్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కె. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కె. సునీల్ కుమార్, కోశాధికారి టి. రాజేష్ బాబు, ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి డి. హంసయ్య, ఉప కార్యదర్శులు వై. ప్రదీప్ కుమార్, బి. రమేష్ బాబు, బి. శ్యామ్ సుందర్ రెడ్డి, కె. ప్రణయ్ కుమార్, పి.రవికుమార్, సాంస్కృతిక కార్యదర్శులు ఏ. వీరేష్, బి. నాగరాజు, బి. బాలకృష్ణ, బి. భాస్కర్, ఈసీ సభ్యులు ఎం. సందీప్ రెడ్డి, ఆర్. క్రాంతి, కే. శ్రీధర్ రెడ్డి, ఎం. లక్ష్మణరావు, జి. శ్రీకాంత్ రెడ్డి, ఏం. దుర్గాప్రసాద్, డి. వెంకన్న, వి. సంతోష్, సలహాదారులు ఆర్. కిషన్, ఆర్. మల్లారెడ్డి, ఎస్. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌తోనే నేరాల నియంత్రణ సాధ్యం

మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 20

నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ చేపట్టాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ అన్నారు. శనివారం ఆయన మందమర్రి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీసీపీ, స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు. నమోదవుతున్న కేసుల వివరాలు, రౌడీషీటర్ల వివరాలు, నేరాల స్వభావం, కేసుల పురోగతి తదితర అంశాలను,తెలుసుకున్నారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి,సూచించారు. నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ అత్యవసరమని, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధికి సంబంధించిన వివిధ అంశాలను సీఐ రమేష్ డీసీపీకి వివరించారు. ఈ తనిఖీలలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సీఐ రమేష్,ఎస్ఐ నరేష్,పాల్గొన్నారు.

రూపాదేవి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- గంగాధర మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళి

రామడుగు/గంగాధర, జూన్ 20 (ప్రజాతీర్పు ప్రతినిధి)

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి 2వ వర్ధంతిని గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గంగాధర ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 260 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అలాగే ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించారు. మండల స్థాయి టాపర్లుగా నిలిచిన కురిక్యాల గ్రామానికి చెందిన కె. శ్రీజకు మొదటి స్థానానికి రూ.6 వేల నగదు బహుమతి, బూరుగుపల్లె గ్రామానికి చెందిన బి. సంజనకు రెండవ స్థానానికి రూ.4 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన రూపాదేవి అందరికీ నాణ్యమైన విద్య అందాలని ఆకాంక్షించేవారని తెలిపారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్, మాజీ జెడ్పీటీసీ సత్తు కనకయ్య, పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసర ఆరోపణలు - చెంగిచెర్ల బీఆర్ఎస్ శ్రేణులు

బోడుప్పల్, జూన్ 20 (ప్రజాతీర్పు):

రాజకీయంగా ఎదుగుతున్న వారిని అడ్డుకోవడానికే కొందరు వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెంగిచెర్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు తమ సొంత స్థలాల్లో నిర్మాణాలు చేపడితే దానిని రాజకీయంగా మలచడం అనవసరమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పర్మల వెంకటేష్ మాట్లాడుతూ, తాను నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఎదిగి, కుటుంబ సభ్యుల మద్దతుతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్లలో సర్వే నంబర్ 5 ఉ 143, ప్లాట్ నం.125లో చట్టబద్ధ అనుమతులతో నిర్మాణ పనులు చేపట్టానన్నారు. 100 ఫీట్ల రోడ్ సెట్బ్యాక్‌ను పాటిస్తూ తన సొంత ప్లాట్‌లో ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్న సమయంలో కొందరు కావాలని దీనిని వివాదంగా మార్చి రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. తాను ప్లాట్ కొనుగోలు చేసే ముందు అన్ని లింక్ డాక్యుమెంట్లు పరిశీలించానని, అయినప్పటికీ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఆధారాలు లేకుండా కొంతమంది విలేకరులు తప్పుడు వార్తలు ప్రచురించడం బాధాకరమని అన్నారు. తన కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ డివిజన్ నాయకులు మాట్లాడుతూ, చెంగిచెర్లలో బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కొందరు వ్యక్తులు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని అన్నారు. పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలైన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. చెంగిచెర్లలో బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు కొనసాగితే భవిష్యత్తులో తగిన విధంగా సమాధానం ఇస్తామని హెచ్చరించారు.

గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

(కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి) జూన్ 20

రహదారులను నిర్మాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని దేవక్కపల్లి, పోతారం, పెరికబండ గ్రామాల్లో 57 లక్షలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల రాకపోకల సౌకర్యాలను కల్పించడం గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. 57 సంవత్సరాలు ఉన్న అర్హులైన కొత్త పెన్షన్ దారులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలో 75 మంది ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోలేదని వారి స్థానంలో సోమవారం క్యాంప్ ఆఫీసులో కొత్తవారికి ప్రోసిడింగ్ కాపీలు అందజేస్తామన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన గాగిల్లాపూర్ గ్రామ చెందిన సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకుడు అన్నాడి మల్లారెడ్డి, బెజ్జంకి చెందిన బొమ్మిడి రాజు, ఎగ్జామ్ క్రాసింగ్ గ్రామానికి చెందిన కూన బాలయ్య కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యాన్ని నింపారు . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఏ ఏం సి చైర్మన్ పులి కృష్ణ, పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, చిలువేరీ శ్రీనివాస్ రెడ్డి, ము కీసరత్నాకర్ రెడ్డి, బైర సంతోష్, రాజు సంతోష్, ఒంటెల ప్రతాపరెడ్డి, సాదిక్, పైడిపల్లి శంకర్, తదితరు పాల్గొన్నారు.

పటాన్ చేరు నియోజకవర్గంలోని 438 మంది 10వ తరగతి ప్రతిభావంతులకు సైకిళ్ల పంపిణీ.

35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల కొనుగోలు

(పటాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి) జూన్ 20

పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని ఆరంభించారు. పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారి 2025 - 2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించిన 438 విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ చేపట్టారు శనివారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 48 ప్రభుత్వ పాఠశాలలు, 89 ప్రైవేటు పాఠశాలలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 438 మంది విద్యార్థులకు 35 లక్షల రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన సైకిళ్లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు మానసిక వికాస శిక్షణా తరగతులతో పాటు పరీక్షా సామాగ్రి పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అనంతరం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు సైతం పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి వినూత్నంగా సైకిల్లు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్ళ కొనుగోలు చేసి అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు పదో తరగతి జీవితం మలుపు తిప్పే కీలక దశ అని పేర్కొన్నారు పదో తరగతిలో సాధించే ఫలితాలే భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది అవుతాయని, లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్ కోసం తమవంతు సహకారం అందిస్తూనే ఉంటామని తెలిపారు విద్యారంగ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విద్యార్థులకు ఆత్మబంధువుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల విద్యాశాఖల అధికారులు, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో రైతుకు కొండంత అండ... నేడు రైతును కుదేలు చేస్తున్న కాంగ్రెస్ పాలన

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ జూన్ 20 ప్రజాతీర్పు

రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా వంటి, 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చి కేసీర్ రైతు పక్షపాతిగా నిలిచారని, గత ప్రభుత్వంలో రైతులకు కొండంత అండగా కేసీర్ ఉంటే నేటి ప్రభుత్వం రైతులను కుదేలు చేస్తున్నదని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మండిపడ్డారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2021లో రైతు దీక్షలో పీసీసీ అధ్యక్షుడిగా రూ. 10వేల కోట్లు ఇస్తే అన్ని పంటలు కొని చూపిస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ రైతుల కోసం ఖర్చు చేసేందుకు రేవంత్ రెడ్డి వద్ద రూ. 10 వేల కోట్లు లేవా అని అడిగారు. కేంద్రం చెప్పిన కోటా వరకు మాత్రమే పంటలు కొంటాం తప్ప రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అదనంగా ఒక్క గింజ కొనే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం రైతులకు మరణశాసనమే అన్నారు. వ్యవసాయాన్ని ఇప్పటికే సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకును చిత్రం చేశారని, పదేళ్లపాటు ధీమాగా ధైర్యంగా బతికిన రైతును మళ్ళీ సమైక్య రాష్ట్రం నాటి కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. 60 ఏళ్ల తెలంగాణలో వ్యవసాయం కన్నీటి సేద్యంగానే సాగిందని, దేశంలోనే అత్యధిక రైతులు ఆత్మహత్యలతో తల్లడిల్లిన నేల తెలంగాణ అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో రైతుకు రక్షణ వలయంగా అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టి మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువుల పూడిక తీసి భూగర్భ జలాలను పెంచామని అన్నారు. కాళేశ్వరం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి కల్పించారని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల సాగునీటి కష్టాలకు కేసిఆర్ పరిష్కారం చూపారన్నారు. దేశ చరిత్రలో ఏ పాలకుడు ఆలోచించని విధంగా రైతుబంధు పేరిట పెట్టుబడి సాయాన్ని ప్రవేశపెట్టారని, రైతుల ఖాతాల్లో నేరుగా 11 విడతల్లో రూ.72 వేల కోట్లు జమ చేసి దేశంలోనే కేసీర్ హయాంలో తెలంగాణ చరిత్ర సృష్టించింది అన్నారు. రైతు కుటుంబానికి భరోసాగా, రోడ్డున పడకూడదని రూ.5 లక్షల రైతు బీమాను అమలు చేసి, రైతుబంధుకు రూ.72 వేల కోట్లు కేటాయించారని అన్నారు. రుణమాఫీకి రూ.29 వేల కోట్లు రైతు బీమాకు రూ.6800 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా లక్ష కోట్లకు పైగా జమ చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అని చెప్పారు.నెర్రెలు బారిన నేలలను పచ్చని మాగాణిలా మార్చి, 2014కు ముందు వానకాలం, యాసంగి రెండు పంటల విస్తీర్ణం రూ.1 కోటి 31 లక్షల ఎకరాలు ఉంటే 2023 నాటికి రూ. 2 కోట్ల 30 లక్షల ఎకరాలకు చేరిందన్నారు. అన్ని రకాల పంటలు ఉత్పత్తులతో తెలంగాణ దేశానికే ఫుట్ బాల్ ఆఫ్ ఇండియా గా మారిందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం రూ.7000 కోట్లకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు కల్లాల వద్ద ప్రతి పంటను చివరి గింజ వరకు కొని రైతుకు కొండంత అండగా కేసీర్ నిలిచారని చెప్పారు. మద్దతు ధరకు కేవలం వరి ధాన్యమే కాకుండా మొక్కజొన్న, జొన్న,శనగ, కందులు, పెసలు, పొద్దుతిరుగుడు, సోయాబీన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. పంజాబ్ నే తలదన్నే విధంగా దేశంలోనే అత్యధిక ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగి పదేళ్లపాటు పండగలా మారిన వ్యవసాయాన్ని మళ్లీ దండగలా మార్చే కుట్ర సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని, 30 నెలలుగా రైతుకు రక్షణగా ఉన్న ఒక్కో పథకాన్ని ఊడగొట్టే పనిలో పడ్డాడని విమర్శించారు. రైతుబంధును రూ.15 వేలకు పెంచుతానని మూడుసార్లు ఎగ్గొట్టి మోసం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్తును ఉరి వేయడానికి రైతు డిస్కం ను తెరపైకి తెచ్చాడని, రైతు బీమాకు కనీసం ప్రీమియం కూడా చెల్లించకుండా 7600 మంది కుటుంబాలకు మొండి చేయి చూపిన మోసగాడు రేవంత్ రెడ్డి అన్నారు. అనేకమంది రైతులు ధాన్యం కుప్పల మీద కుప్పకూలినా ఈ ప్రభుత్వానికి కనికరం రాలేదని, ప్రభుత్వ అసమర్థత వల్ల ఇప్పటికే వెయ్యి మంది రైతుల వరకు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన ఈ తరుణంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం మరో శరాఘాతమే అని దుయ్యబుటారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పంటలు చివరి గింజ వరకు కొనడమే కాకుండా రూ.500 బోనస్ కూడా చెల్లిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు చేతులెత్తేస్తున్నాడని ప్రశ్నించారు. పంటలు కొనుగోలు చేయకపోతే కేంద్రం మెడలు వంచుతామని మే 25న ముఖ్యమంత్రి చేసిన హెచ్చరిక ఏమైందన్నారు. 40 రకాలకు ఉన్న బోనస్ ను కేవలం 7 రకాల కే కుదించి తక్కువ దిగుబడి వచ్చే రకాలకే పరిమితం చేసి రైతులను దొంగ దెబ్బ తీశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేంద్రం కొర్రీలు పెడితే ఢిల్లీలో ధర్నా చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కేంద్రం కొనుగోలు చేయని పంటలు సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసి కేసీర్ రైతులకు అండగా నిలిచారన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం టార్గెట్ పెట్టినంత మాత్రమే సేకరిస్తామనడం అత్యంత దుర్మార్గమని చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్క గింజ కూడా కొనకుండా రైతులను దళారుల పాలు చేసి రైతుల నెత్తిన పిడుగు వేసి చేతులు దులుపుకుంటామంటే కుదరదు అన్నారు. కేంద్రంపై ఒత్తిడి తేవాల్సింది పోయి బీజేపీ తో లోపాయి గారి ఒప్పందాలు చేసుకొని అన్నదాతలను నట్టేట ముంచుతూ బడాబాయితో సఖ్యతగా ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్న సీఎం కేంద్రం నుంచి సాధించింది ఏమిటని ప్రశ్నించారు. 71 సార్లు ఢిల్లీ యాత్రలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పంట కొనుగోళ్ల గురించి ఒక్కసారైనా ప్రస్తావించారా అని అన్నారు. తెలంగాణలో పండే పంటల్లో కేంద్రం కొనేది అరకొర మాత్రమే అని అందులో వడ్లు మూడో వంతు మిగతా పంటలు కేవలం 25 శాతం అన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ సర్కారు ఇంత దారుణంగా చేతులెత్తేస్తే 70 లక్షల మంది రైతులకు దిక్కెవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కాడె పడేసిన కాంగ్రెస్ సర్కార్ కు రైతులు కర్రుగాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతు వ్యతిరేక ముఖ్యమంత్రిని రైతు ద్రోహి కాంగ్రెస్ సర్కారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకు కొనకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని, వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై 70 లక్షల మంది రైతులు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

రైతులను గోసపుచ్చుకుంటూనే కదా మేము మాట్లాడేది. ఇదంతా కేవలం మేము రైతుల పక్షాన మాట్లాడితే ఇక్కడ ఉండే బుడ్డరకామ్ నాయకులతో మంత్రి మాట్లాడిస్తున్నాడని ఎద్దేవా చేశారు.చట్టాలను రూపొందించే వ్యవస్థ, పరిపాలన, న్యాయవ్యవస్థ మూడు స్తంభాలు అయితే నాలుగో స్తంభంగా జర్నలిస్టులు ఉన్నారు. ఈ నియోజకవర్గంలో పత్రికా స్వేచ్ఛను హరిస్తూ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. రాసే హక్కు పత్రిక విలేకరులకు లేదా అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఈ ప్రభుత్వ నైజమా అని అన్నారు. పెడదామంటే ఆశ కొడదామంటే భయం అన్న విధంగా ఈ ప్రభుత్వం తయారైందని, కేసులు పెడుతూ భయపెట్టడం అప్రజాస్వామికం అని చెప్తూ తీవ్రంగా ఖండించారు.

బడిపంతులుగా మారిన ఎస్పీ నరసింహ ఐపీఎస్

- "ఉత్తరధృవం.. దక్షిణధృవం పాఠం నేర్పి.. ఆసక్తిగా తిలకించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు."

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్20

సర్కారు పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య - ఎస్పీ.



పూర్వపు వృత్తిని గుర్తుచేసుకుని విద్యార్థులకు పాఠాలు బోధించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ. సూర్యాపేట జిల్లా ఎస్పీ గారు ఈరోజు సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. మరో మారు తన పూర్వపు ఉపాధ్యాయ వృత్తిని గుర్తుచేసుకొని ఉత్తరధ్రువం.. దక్షిణధ్రువం.. అంటూ సాంఘికశాస్త్రం పాఠాలను ఎనిమిదోవ తరగతి విద్యార్థులకు బోధించారు. ఎస్పీ గారు చెప్తున్న పాఠాలను విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. జూనియర్ అసిస్టెంట్ కు సన్మానం.. తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలనందే తన కుమారుడు రుత్విక్ ను చెప్పించిన జూనియర్ అసిస్టెంట్ హరితను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన అనుభవిజ్ఞులైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని పిల్లలకు అర్థమయ్యే రీతిలో సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తారని తెలిపారు. కావున తల్లిదండ్రులు విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం కోసం ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని కోరారు. చెడు అలవాటులకు దూరంగా ఉండాలని మంచి స్నేహితులను మంచి పుస్తకాలను ఎంచుకొని కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు నైపుణ్యంతో విద్యార్థులకు పాఠాలు బోధించాలని సర్కారు బడుల ప్రాముఖ్యతను సామర్థ్యాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎస్పీ గారు వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ పట్టణ సిఐ వెంకటయ్య, ఎస్ఐలు ఏడుకొండలు, సాయిరాం, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

వార్షిక విద్యా ప్రణాళికపై ఓరియంటేషన్ సమావేశం నిర్వహణ

మంథని, జూన్-20 (ప్రజాతీర్పు)

మంథని మండల వార్షిక విద్యా ప్రణాళికపై మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ఉపాధ్యాయులంతా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నివేదికల నిర్వహణతో పాటు విద్యార్థుల ప్రగతిని మెరుగుపరిచే దిశగా కృషి చేసి పెద్దపల్లి జిల్లాలో మంథని మండల స్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండికేటర్ల మదింపులో జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించినందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇదే స్థాయిలో శ్రమించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, జీహెచ్ఎస్, ఆరెంద పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, జె. సురేష్ కుమార్, ఈదులపల్లి నరసింహారావులు మాట్లాడుతూ.. తమ పాఠశాల సముదాయాల్లో పనిచేసే ఉపాధ్యాయులంతా ఎఫ్ఎల్ఎన్‌లోని అన్ని సామర్థ్యాల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని, తద్వారా స్కూల్ కాంప్లెక్స్ ర్యాంకింగ్‌ను మెరుగుపరచాలని కోరారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయులంతా తమ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంథని మండలంలోని మల్లెపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎగ్గడి సురేష్ గత విద్యా సంవత్సరంలో పాఠశాల మొత్తం హాజరులో 90 శాతం హాజరు నమోదు చేయించినందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ అందజేసిన ప్రశంసాపత్రాన్ని ఎంఈఓ మరియు స్కూల్ కాంప్లెక్స్ జానపద గేయాల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అరుదైన ప్రశంస అందుకున్నందుకు పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు మల్లయ్య, సుప్రజ, రాధిక, స్వప్నతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు.. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ

మంథని, జూన్-20 (ప్రజాతీర్పు)

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెల 6 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం (ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్) కొనసాగుతోంది. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మెరుగైన విద్యా వాతావరణం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోస్తు కో-ఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, బోధనేతర సిబ్బంది సుధాకర్, రాజు, దుర్గరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన మండల స్వర్ణకార సంఘం

(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)జూన్ 20

రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు ఇల్లంతకుంట మండల తహసీల్దార్ కు స్వర్ణకారుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రధాన డిమాండ్ లను, 1),స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి ని ఏర్పాటు చేయాలి,2) జి ఒ 272 ను సవరణ చేసి పటిష్టంగా అమలు పరిచి స్వర్ణకారుల ను దొంగ బంగారం రికవరీ నుండి కాపాడాలి, 3) 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత -నేత కార్మికులకు ఇచ్చే విధంగా రు 5000/-పింఛన్ మంజూరి చేయాలని తహసీల్దార్ కు ఇచ్చిన వినతి పత్రంలో తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వెగ్గళం రాధాకిషన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరుపాక అనిల్ కుమార్, చిలుముల శ్రీనివాస్, వెగ్గళం పరిపూర్ణ చారీ,అనుపురం చిరంజీవి, చిలుముల రమేష్, కలికోట రవీంద్రచారి, వెగ్గళం శ్రీనివాస్, అనుపురం రవి వెగ్గళం సత్యనారాయణ, వెగ్గళం విజయ్ కుమార్, వెగ్గళం అరవింద్, తదితరులు పాలుగోన్నారు

పెద్దపల్లి-జూలపల్లి డబుల్ రోడ్డు నాణ్యతపై స్వతంత్ర విచారణ జరపాలి

(జంగ మహేందర్, ప్రజా తీర్పు ప్రతినిధి) ధర్మారం జూన్ 20

పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి జూలపల్లి మండల కేంద్రం వరకు ఇటీవల నిర్మించిన డబుల్ రోడ్డు పనుల నాణ్యతపై ప్రజలలో వ్యక్తమవుతున్న సందేహాలను నివృత్తి చేయడానికి స్వతంత్ర సాంకేతిక విచారణ నిర్వహించాలని జూలపల్లి మండల అభివృద్ధి సాధన సమితి అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా వెంకట్రావుపల్లి, కాచాపూర్, వాడకాపూర్ మరియు జూలపల్లి ప్రాంతాలలో నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్, రోడ్లు డ భవనాల శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు సమితి అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ వినతిపత్రాలపై 30 రోజులలోగా తగిన చర్యలు తీసుకోకపోతే, సమాచార హక్కు చట్టం--2005 మరియు సంబంధిత శాఖల ఫిర్యాదు పరిష్కార విధానాల ప్రకారం ఉన్నతాధికారులను, విజిలెన్స్ సంస్థలను మరియు అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని వినమ్రంగా తెలియజేస్తున్నామని ప్రజా ధనంతో నిర్మించిన రహదారులలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, అవసరమైతే చీఫీదీ గుర్తింపు పొందిన ప్రయోగశాలల ద్వారా నమూనాలను పరీక్షించాలని ఆయన కోరారు. ప్రజలందరూ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని సమితి అధ్యక్షుడు తిరుపతి పిలుపునిచ్చారు ఇట్టి రోడ్డును స్టేట్ హైవే సాధించేవరకు విశ్రమించమని ఎన్ని సంవత్సరాలు అయినా స్టేట్ హైవే కోసం పోరాడతానని ఆయన అన్నారు

చాక చక్యంగా రెండురోజుల్లో దొంగల్ని పట్టుకున్న జగిత్యాల పోలీసులు

దొంగిలించిన బంగారం స్వాదినం దొంగలు అరెస్ట్

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్20

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 16- 6 -2026 రోజున ఫిర్యాదురాలు గండి లలిత భర్త. వంశీ, వయసు.22 సంవత్సరాలు, నివాసం.తాండ్రియాల గ్రామం. కథలాపూర్ మండలం జగిత్యాల జిల్లా అనునామే ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిర్యాదురాలు యొక్క కుమారుని ఆరోగ్యం బాగాలేనందున జగిత్యాల పట్టణంలో గల జంబిగద్దె సమీపంలోని మహదేవ హాస్పిటల్ కు వచ్చి వైద్యం చేయించుకుని హాస్పిటల్ బిల్ కట్టడానికి డబ్బులు లేనందున ఆమె యొక్క మెడలో ఉన్న బంగారు పుస్తెలు మరియు గుండ్లు అమ్ముదామని అనుకుంటుండగా అట్టి విషయాన్ని విన్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె యొక్క బంగారం అమ్మి డబ్బులు తీసుకొస్తామని నమ్మబలికి అట్టి బంగారం తీసుకొని పారిపోయినారు అని ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పట్టణ ఎస్సై ఎం. సుప్రియ దర్యాప్తు చేపట్టగా ఈరోజు తేదీ 19- 6-2026 రోజున సాయంత్రం ఐదు గంటల సమయంలో కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారని సమాచారం రాగా జగిత్యాల పట్టణ ఎస్సై ఎం .సుప్రియ, కానిస్టేబుల్స్ జీవన్ మరియు చంద్రశేఖర్ లు వారిని పట్టుకుని ఇద్దరి పంచుల సమక్షంలో విచారించగా వారు 1కత్తెరపాక దేవేందర్ తండ్రి.నరసయ్య ,49 సంవత్సరాలు , నివాసం షాత్రాజ్ పల్లి గ్రామం, వేములవాడ మండలం, సిరిసిల్ల జిల్లా మరియు 2.నంద్యాల తిరుపతిరావు తండ్రి భూపతిరావు, 48 సంవత్సరాలు, నివాసం.మల్లాపూర్ గ్రామం ,గంగాధర మండలం, కరీంనగర్ జిల్లా అని తెలిపి వారు అట్టి బంగారు పుస్తెలు మరియు గుండ్లు వారిని మోసం చేసి తీసుకెళ్లినామని వాటిని అమ్ముకుందామని వెళు న్నామని తెలుపగా వెంటనే ఎస్ఐ పంచుల సమక్షంలో అట్టి దొంగల వద్ద నుండి బంగారం స్వాధీన పరుచుకుని వారిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించనైనది అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలియపరిచారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020